
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 17-4-2025 పేజీలు : 10




2 లో..

## రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో మెగా హెల్త్ క్యాంప్



# ఇన్‌చార్జి మార్పు ఉంటుందా?

కరీంనగర్ :

కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌ఛార్జిని మార్చుతారని ఆ పార్టీలో ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఏ పార్టీకైనా జిల్లా రాజకీయాల్లో జిల్లా కేంద్ర అసెంబ్లీ నియోజక వర్గ రాజకీయాలు, ఆ రాజకీయాలకు నాయకత్వం వహించే నేతలు కీలకంగా ఉంటారు. దీంతో కాంగ్రెస్‌కు జిల్లా అధ్యక్ష పదవి ఎంత ముఖ్యమో కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవికి అంత ప్రాధాన్యం ఉన్నది. గత ఎన్నికల్లో ఈ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పురమల్ల శ్రీనివాస్ పోటీ చేసి ఓడిపోయారు. ఎమ్మెల్యేలు లేని చోట ఆ పదవికి పోటీ చేసిన వ్యక్తినే నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా భావించడం ఆనవాయితీగా వస్తున్నది. పురమల్ల శ్రీనివాస్ తొలుత మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచరుడిగానే ఉంటూ వచ్చినా ఆ తర్వాత క్రమంలో కొంత స్వతంత్రంగా వ్యవహరించడం ప్రారంభించారు.

## నామినేటెడ్ పోస్టుల కోసం
# అనుచరుల పేర్ల ప్రతిపాదన

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వెలిచాల రాజేందర్‌రావు, అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్ ఉన్నా వారు ఆ పదవుల్లో నామమాత్రంగా మారిపోయారనే విమర్శలు వచ్చాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటే ఇక్కడ చెల్లుబాటవుతూ వారిద్దరూ ఆయన చెప్పిన దానికి తలూపడం మినహా చేసేదేమి లేని విధంగా మారిపోయారనే భావన పార్టీ వర్గాల్లో ఉంది. ఈ పరిస్థితి నుంచి బయటపడి పురమల్ల నామినేటెడ్ పదవుల విషయంలో తాను కొందరి పేర్లను ప్రతిపాదిస్తూ జాబితాను తయారు చేసి ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సమర్పించారు. మరికొన్ని విషయాల్లోనూ ఆయన ఇలాగే వ్యవహరించడం జిల్లా మంత్రి పొన్నంకు అగ్రహం కలిగించారని సమాచారం. డీసీసీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి తాను నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్నా తనను ఏమాత్రం సంప్రదించకుండా నిధులు తదితర కేటాయింపులు చేస్తూ మంత్రి పొన్నం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పర్యటన విషయాలు తనకు సమాచారం ఇవ్వడం లేదని, ఇసుక కాంట్రాక్టులు, పార్కు నిర్వహణ కాంట్రాక్టు తనకు కావాల్సిన వారికి ఇప్పించుకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారం పార్టీలో తీవ్ర కలకలానికి దారితీసింది. ఈ వ్యవహారంపై కొందరు నియోజకవర్గ నాయకులు టీపీసీసీకి ఫిర్యాదు చేశారు. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ పురమల్ల శ్రీనివాస్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేసింది. ఆయన దానికి ఏ జవాబు ఇచ్చారో.. పార్టీ ఏమి ఆలోచించిందో.. కాని ఆ వ్యవహారంపై ఆ తర్వాత ఏలాంటి ప్రకటన వెలువడలేదు. అది అక్కడికి సద్దుమణిగినా పురమల్ల శ్రీనివాస్‌ను నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవి నుంచి తొలగిస్తారని ప్రచారం ప్రారంభమైంది. కొద్ది రోజులుగా ఈ ప్రచారం ఊపందుకుంది.



- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

4 లో..

## కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు నమ్మకం కోల్పోయారు

## గురుకుల విద్యార్థులకు నాణ్యమైన
# ఆహారాన్ని అందించాలి

3 లో..

- బాలికల వసతి గృహం సందర్శన, తరగతి గదుల పరిశీలన
- కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



# రామగుండం పోలీస్ కమీషనరేట్ లో మెగా హెల్త్ క్యాంప్

**ఆరోగ్య సమస్యల పట్ల శ్రద్ధ వహించాలి - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్**




**పెద్దపల్లిజిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 16:**
నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల శ్రద్ధ వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు, సిబ్బంది, హెూంగార్డ్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కమీషనరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. రేని హాస్పిటల్ కరీంనగర్, కేర్ హాస్పిటల్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ గోదావరిఖని, మాక్స్ విజన్ వరంగల్ ల, మంచిర్యాల ప్రభుత్వం హాస్పిటల్ డాక్టర్ సునీల్, సైకియాట్రిస్ట్ గారి సౌజన్యంతో ఏర్పాటు ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గైనకాలజిస్ట్, సిపిఆర్ స్పెషలిస్ట్, ఆప్తాల్మాలజిస్ట్, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీస్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అవరమైన సిబ్బంది డాక్టర్ల సూచన మేరకు షూగర్, ఈసిజీ, 2డిఇకో, సిఎఫ్టి, కంటి, దంతలకు సంబందించిన పరీక్షలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స అయిన సిపిఆర్ విధానాన్ని ఎలా చేయాలి అనేది స్పెషలిస్ట్ డాక్టర్లు సిబ్బందికి తెలియజేయడం జరిగింది. సిపి కూడా స్వయంగా సిపిఆర్ చేసే విధానాన్ని చేశారు. ఈ వైద్య శిబిరంలో పోలీస్ కమిషనర్ సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ శిబిరానికి వచ్చిన పోలీస్ సిబ్బందిలో ఎలాంటి వ్యాధులతో భాధపడుతున్నారు. వారు ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ వైద్యులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..... ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న పోలీస్ సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టుకోకుండా డాక్టర్లు సూచించిన సలహాలను పాటిస్తూ సమయానికి మందులను తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా వుండాలని, ముఖ్యంగా సిబ్బందికి విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగ చేయడంతో పాటు రోజు వారి జీవితంలో ఆహరపు అలవాట్లలో మార్పు అవరసమని, పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా వుంటే శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలమని, సిబ్బంది రక్షణ, ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులకు ఉందని , ఈ వైద్య శిబిరంలో సహకరించిన రేని కరీంనగర్, కేర్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ కరీంనగర్, మాక్స్ విషన్ వరంగల్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపిలు అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్ తో పాటు ఎసిపిలు, ఆర్.ఐ లు, ఇన్స్పెక్టర్లు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఆర్.ఎస్.ఐలు ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది, రెనీ హాస్పిటల్ - కరీంనగర్ డాక్టర్ రవి కుమార్ - , డాక్టర్ లతీష్ రెడ్డి - క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, డాక్టర్ కె. సునీల్ కుమార్ - సైకియాట్రిస్ట్, డాక్టర్ థరోన్ అత్యవసర వైద్యుడు, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ సీసీపీర్, కేర్ హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ ముఖేష్ - కార్డియాలజిస్ట్, డాక్టర్ రమేష్ - న్యూరాలజిస్టు, డాక్టర్ మధు - ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ ఫరూక్ - జనరల్ ఫిజిషియన్, డాక్టర్ ఫరియా - గైనకాలజిస్ట్, మిస్టర్ లక్ష్మణ్ - సీపీఆర్ స్పెషలిస్ట్, మిస్టర్ కిరణ్ - హెచ్ ఓ డి, కేర్ హాస్పిటల్, డెంటల్ హాస్పిటల్ - గోదావరిఖని డాక్టర్ శ్రీకాంత్ - డెంటల్ స్పెషలిస్ట్, మాక్స్ విజన్ - వరంగల్ డాక్టర్ నవీన్ - ఆప్తాల్మాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు.




# రామగిరిలో శ్రీనుబాబు పర్యటన

**రామగిరి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :**రామగిరి మండలంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల.శ్రీనుబాబు బుధవారం పర్యటించి పలు సేవా కార్యక్రమాలతో పాటు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. ఆదివారం పేట గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎలువాక సునీల్ కుమార్తె కర్ణవేదం కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం లద్నాపూర్ గ్రామంలో కాలు ఫ్రాక్చర్‌తో విశ్రాంతిలో ఉన్న కాంగ్రెస్ నేత రామిండ్ల సంపత్‌ను పరామర్శించారు. ఆదివారం పేట గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానాన్ని దర్శించి, ప్రజల శ్రేయస్సు కోసం అమ్మవారి ఆశీస్సులు కోరారు.



# ఏప్రిల్ 30 లోపు టెట్ పరీక్ష కోసం ఆసక్తి గల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 15:**ఏప్రిల్ 30 లోపు టెట్ పరీక్ష కోసం ఆసక్తి గల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డీఈఓ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు తెలిపిన ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టిజి టెట్ 2025) కు హాజరగు అభ్యర్థులు ఏప్రిల్ 30 లోపు **https://tgtet.aptonline.in/tgtet** వెబ్ సైట్ నందు ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.



# నేలరాలిన వరి మామిడి పంటలను పరిశీలించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 16:**
కాల్వ శ్రీరాంపూర్ మండలం లో మంగళవారం రోజు రాత్రి తీవ్ర గాలి వానలకు చిన్న రాత్ పల్లి పెదరాత్ పల్లి తదితర గ్రామాల్లో గల మామిడి వరి పంటలు నేలమట్టమయ్యాయి నోటి కంటే దశలో రైతులు తీవ్రంగా నష్టపోయారు పంటలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆర్టికల్చర్ అధికారులతో కలిసి బుధవారం రోజున పరిశీలించారు ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య రైతులు తదితరులు ఉన్నారు.

# పెండింగ్ వేతనలకై ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

**రామగిరి, ఏప్రిల్ 16:**పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో భద్ర శైలజకు వినతిపత్రం అందజేశారు. ఐఎన్టీయూసీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని, మెనీపేస్టోలో పేర్కొన్న విధంగా ఎఫ్టీఈ నియామకాలు, పే స్కేలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పెరవేణి కొమరయ్య, ముప్పిడి నాగేష్, ఎంజాల సతీష్, కన్నూరి రాజయ్య, ఎడ్లపల్లి సంపత్, సందవేన జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు భూ భారతి పై అవగాహన కార్యక్రమాల నిర్వహణ**

**-భూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 16:**
ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి పై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు పెద్దపల్లి జిల్లాల్లో మండల స్థాయిలో భూ భారతి చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ అవగాహన కార్యక్రమాలకు రెవెన్యూ డివిజన్ అధికారులు, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) , జిల్లా కలెక్టర్ హాజరై ప్రజలకు చట్టంలోని అంశాలను వివరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 17 న ఉదయం 10 గంటలకు అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద మధ్యాహ్నం 2 గంటలకు రామగుండం మండలంలోని ఎన్టిపిసి మిల్లినియం హాల్ వద్ద ఏప్రిల్ 19న ఉదయం 10 గంటలకు ధర్మారం మండలంలోని నందిమేడారం రైతు వేదిక వద్ద ఏప్రిల్ 21 న ఉదయం 10 గంటలకు ఎలిగేడు మండలంలోని ఎలిగేడు రైతు వేదిక వద్ద మధ్యాహ్నం 2 గంటలకు జూలపల్లి మండలంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ హాల్ వద్ద ఏప్రిల్ 22న ఉదయం 10 గంటలకు రామగిరి లోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద మధ్యాహ్నం 2 గంటలకు కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద ఏప్రిల్ 23న ఉదయం 10 గంటలకు మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద ఏప్రిల్ 24న ఉదయం 10 గంటలకు ఓదెల మండలం లోని ఓదెల రైతు వేదిక వద్ద మధ్యాహ్నం 2 గంటలకు ముత్తారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు పాలకుర్తి మండలం లోని పాలకుర్తి రైతు వేదిక వద్ద మధ్యాహ్నం 2 గంటలకు శ్రీరాం పూర్ మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద ఏప్రిల్ 26న ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ మండలం లోని సుద్దాల రైతు వేదిక వద్ద ఏప్రిల్ 28న ఉదయం 10 గంటలకు పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద భూ భారతి చట్టం పై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలోని రైతులు, భూ యజమాన్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-సీరియల్ నెంబర్ ప్రకారం రైతుల దగ్గర నుంచి నాణ్యమైన పంట కొనుగోలు
- ధాన్యం తరలింపు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే జరగాలి
- 24 గంటల ధాన్యం తరలింపు జరిగేలా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలి
- సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి), ఏప్రిల్ -16:** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. దానంత తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, డిప్యూటీ తాహసిల్దార్ మహేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కొనుగోలు అంశంలో సమస్యల పై రైతులు 08728-224045 నెంబర్ కు ఫోన్ చేయాలి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 16:** పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో షెడ్యూల్ విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని , నాణ్యమైన పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నామని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ సైతం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ఐకెపి, ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు గోన సంచులు, లారీల ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 7995050780 ఫోన్ నెంబర్ కు కాల్‌చేయాలనికలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కొనుగోలుప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుందని రైతులకు ధాన్యంకొనుగోలు అంశంలోఏటువంటి ఫిర్యాదులు సమస్యలుఉన్నవెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 08728-224045 కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గురుకుల విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

- బాలికల వసతి గృహం సందర్శన, తరగతి గదుల పరిశీలన - కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**జమ్మికుంట, ఏప్రిల్16( ప్రజాజ్యోతి ):** గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్ని రకాల వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హుజురాబాద్ కేసి క్యాంపు వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు ఎస్.ఏ -2 హిందీ పరీక్ష రాస్తుండడంతో కల్పించిన ఏర్పాట్లపై ఉపాధ్యాయులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్లోని గదులను, డైనింగ్ హాల్, కిచెన్ సందర్శించారు. వంట పాత్రలు బాగా శుభ్రం చేయాలని, నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని ఆదేశించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి భవిష్యత్తులో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. వీరి వెంట ప్రధానోపాధ్యాయురాలు టి.శారద ఉన్నారు. **మిషన్ భగీరథ గ్రిడ్ పరిశీలన:** హుజురాబాద్ కెసి క్యాంప్ పరిధిలోని మిషన్ భగీరథ గ్రిడ్, కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ఇంట్రా, డివిజన్, గ్రిడ్ కార్యాలయ గదులను, ఇక్కడ ఏర్పాటుచేసిన ల్యాబ్ ను పరిశీలించారు. కార్యాలయ పరిధిలోని సిబ్బంది వివరాలను, ఫీల్డ్ సిబ్బంది విధులను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం దృష్ట్యా మిషన్ భగీరథ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, తాగునీటి సరఫరాలో సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వీరి వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్ కుమార్, డివిజనల్ ఇంజనీరింగ్ నసీమొద్దీన్ ఉన్నారు. **మున్సిపల్ కార్యాలయం సందర్శన :**హుజురాబాద్ పురపాలక సంఘం కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఇక్కడ మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో పొడి చెత్తను సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. రిసోర్స్ పర్సన్లు పొడి చెత్త సేకరిస్తుండగా (డ్రై రిసోర్స్ సెంటర్ లకు) తరలిస్తున్న విధానాన్ని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కలెక్టర్ కు వివరించారు. ఆర్డిఓ రమేష్, రిసోర్స్ పర్సన్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన జుడిషియల్ మినిస్టీరియల్ పరీక్షలు



**రామగిరి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జుడిషియల్ మినిస్టీరియల్ అండ్ సబ్-ఆర్డినేట్ సర్వీసెస్ కు సంబంధించిన ఆఫీస్ అసిస్టెంట్ పోస్టుల రాత పరీక్షలు బుధవారం మంథని జేఎన్టీయూ కళాశాలలో ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం సెషన్‌లో జరిగిన జూనియర్ అసిస్టెంట్ పోస్టుల పరీక్షకు మొత్తం 100 మంది అభ్యర్థుల్లో 67 మంది హాజరయ్యారు. మిగిలిన 33 మంది గైర్హాజరయ్యారు. అదేవిధంగా, సాయంత్రం నిర్వహించిన మరో సెషన్‌లో 56 మంది పరీక్ష రాయగా, 44 మంది అభ్యర్థులు హాజరుకాలేకపోయారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు చురుగ్గా కొనసాగినట్లు తెలుస్తోంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ విభాగం ముందస్తు చర్యలు తీసుకుంది. ఎస్సై చంద్రకుమార్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తును పటిష్ఠంగా అమలు చేశారు. పరీక్షలు నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు.

# ఓర్వలేక సోనియా రాహుల్ పై కేసులు

**కేంద్రానికి వ్యతిరేకంగా నిరసనలు చేపడతాం**

**కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతుల**



**గోదావరిఖని , ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** నేషనల్ హెరాల్డ్ పేరిట కాంగ్రెస్ పార్టీ అధి నేత్రి సోనియా గాంధీ,అగ్ర నేత రాహుల్ గాంధీని బిజెపి ప్రభుత్వం ఇరకాటంలో పెట్టాలని చూస్తుందని కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్,పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆరోపించారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.నేషనల్ హెరాల్డ్ పత్రిక 1938 లో నెహ్రూ స్థాపించారని,ఆర్థిక ఇబ్బందులతో ఆ పత్రిక 2008 లోనే మూతపడ్డదని గుర్తు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసును 2012లో బీజేపీ నాయకులు సుబ్రహ్మణ్యస్వామి వేసి గత 12 సంవత్సరాలుగా సోనియా గాంధీ,రాహుల్ గాంధీని ఇరాకటంలో పెడుతున్నారని తెలిపారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రధాని నరేంద్ర మోడీ,హెూం మంత్రి అమిత్ షా మూతపడిన పత్రికపై రాజకీయం చేస్తూ నేషనల్ హెరాల్డ్ పై కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఇటీవల రాహుల్ గాంధీ పేరును ఛార్జ్ షీట్ లో చేర్చడం సరికాదన్నారు.బీజేపీ ప్రభుత్వం విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలుపనున్నట్లు వెల్లడించారు.విలేకరుల ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు,అల్లి శంకర్ పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో జమ్మికుంట విద్యార్థికి అరుదైన గౌరవం



**జమ్మికుంట,ఏప్రిల్16(ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జోయల్ మెక్ కు ఈ గిన్నిస్ బుక్ లో అరుదైన గౌరవం దక్కింది. డిసెంబర్ 1, 2024లో పియానో వాయించే పోటీల్లో పాల్గొని ప్రపంచ స్థాయిలో మ్యూజిక్ ప్రదర్శనలు చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో స్థానం పొందాడు. కీబోర్డ్ సంగీత కళాకారుల బృందం గంటలో 1046 వీడియోలు అప్లోడ్ చేసి స్థానం సాధించారు. జోయల్ మెక్ ని స్కూల్ కరస్పాండెంట్ సునీల్ కుమార్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు నమ్మకం కోల్పోయారు

**- సాగునీరందక ఈ సీజన్లో ఎండిపోయిన పంటలు-రైతులకు ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లించాలి**

**- ఎమ్మెల్యే గంగుల కమలాకర్**





**కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు నమ్మకం కోల్పోయారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు,బుధవారం కొత్తపెల్లి మండలంలోని మల్కాపూర్,బద్దిపల్లి గ్రామాలలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా నష్టం చేసిందన్నారు,కరీంనగర్ నియోజకవర్గ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే వరి కోతలు మొదలు పెట్టారని, కొన్ని ప్రాంతాల్లో ఇంకా వరి కోతలు మొదలు కాలేదని,కరీంనగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలలో ఆలస్యంగా నాట్లు వేస్తారని అందువల్ల కోతకు రావడానికి ఇంకా కొంత సమయం పడుతుందన్నారు,అయితే ఏప్రిల్ మొదటి రెండు వారాల్లో వరిపైరుకు చివరి తడి నీరు అందించాల్సిన అవసరం ఉండేదని కానీ ప్రభుత్వం నీరందించక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ సీజన్లో ఎండిన వరి పంటకు 500 రూపాయల బోనస్ ను చెల్లించాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చివరి తడి వరకు నీరిచ్చామని,సమృద్ధిగా నీళ్లు ఉన్నందున వరి కోతలకు కూడా ఇబ్బంది అయ్యే పరిస్థితి ఉండేదని తద్వారా ఆ రైతులు నీరు బంద్ చేయండి అని ఎస్సారెస్పీ వాళ్లు మాతో చెప్పుకునే పరిస్థితి గతంలో నెలకొందని గుర్తు చేశారు.ఈ సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులనే నిండుకుండలా ఉండేవని,ప్రభుత్వనిర్లక్ష్యంకారణంగా వెలవెలబో తున్నాయన్నారు.కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ఆయా రైతుల ఖాతాల్లో రెండు మూడు రోజుల్లోనే డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కరీంనగర్ నగర ప్రజలకు త్రాగునీటికి ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని లేనిచో ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్,బి ఆర్ఎస్ పార్టీ కొత్తపెల్లి మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్,కొత్తపెల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత -మహేష్,మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు,మాజీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, మాజీజడ్పీకో అప్షన్‌సభ్యులు సాబీర్‌పాషా,మాజీఎంపీటీసిలుగంగమ్మ,నర్సన్న,లసుమయ్య,ఉప సర్పంచ్లుశ్రీనివాస్,మాజీఅర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ సూడా డైరెక్టర్ నేతి రవివర్మ, బిఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చంద్ర, నాయకులు ఉప్పు తిరుపతి, రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# నాణ్యతే ప్రథమం - వేగం కాదు

**- కాళేశ్వరం దురవస్థకు బీఆర్ఎస్ నిర్లక్ష్యమే కారణం - పుట్ట మధుకర్ వ్యాఖ్యలు అసత్యం**

**- ఉద్యోగాలపై విమర్శలు సిగ్గు చేటు - ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న మంత్రి శ్రీధర్ బాబు**





**రామగిరి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** అభివృద్ధి పనులు వేగంతో కాకుండా నాణ్యతతో జరగాలని, అటువంటి నిర్మాణాలే ప్రజల అవసరాలను తీరుస్తాయని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ పేర్కొన్నారు. బుధవారం సెంటినరీ కాలనీ శ్రీపాద ఐఎన్టీయూసీ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, మంథని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఎదుర్కోలేక కావాలని కుట్రపూరిత విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టును వేగంగా పూర్తిచేయాలనే ఆత్రుతలో నాణ్యతను పక్కనపెట్టి నిర్మాణాలను పూర్తిచేశారని, అందుకే నేడు ఆ ప్రాజెక్టు సమస్యల చెరలో కూరుకుపోయిందన్నారు. కాళేశ్వరం కూలిపోయే పరిస్థితికి నేడు చేరినదానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చూపిన నాణ్యత నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పెద్దపల్లి - కాటారం రహదారి పనులపై చేసిన ఆరోపణలపై స్పందించిన తోట్ల తిరుపతి యాదవ్ మధుకర్ ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా ఉన్న సమయంలో నిర్మించిన కొన్ని బ్రిడ్జిలు గాలికే కూలిపోయిన ఘటనలను ప్రజలు మరచిపోలేదని, అదే ఆయన పాలనకు అద్దం పడుతుందన్నారు. నాణ్యత లోపంతో కోరిన బ్రిడ్జిలా పునర్నిర్మాణాల్లో సంబంధిత కంపెనీలను బ్లాక్‌లిస్ట్ చేసి, రీటెండర్ ప్రక్రియ ద్వారా బాధ్యతలు ఇతర సంస్థలకు అప్పగించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు అయినప్పటికీ ఉద్యోగ నియామకాలు జరగలేదన్న పుట్ట మధుకర్ వ్యాఖ్యలు సిగ్గుచేటని, ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన ఆరు నెలల్లోనే మంథని జేఎన్టీయూ కళాశాలలో ఉద్యోగం చేస్తున్న150 మంది విధుల నుండి తొలగించి, వారి ఉపాధి పై దెబ్బకొట్టిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచార సందర్భంగా రత్నాపూర్ గ్రామంలో పరిశ్రమ ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు ఇచ్చిన హామీని అమలు చేయడాన్ని చూసి బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారని, ప్రజాదరణ కోల్పోతున్న ఈ నేతలు అభివృద్ధిని అడ్డుకునేందుకు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని విమర్శించారు. అభివృద్ధిని కళ్లారా చూస్తున్న ప్రజలు ఈ అసత్య ఆరోపణలను నమ్మరని, విమర్శల కంటే పనులే ప్రజల మద్దతును పొందుతాయని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ వ్యాప్తంగా శంకుస్థాపనలు చేస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడాన్ని ప్రజలు హర్షిస్తున్నారని, అదీ ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్షంలో ఉన్నా బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరాన్ని విస్మరిస్తున్నారని ఆరోపించారు. నాణ్యతతో కూడిన అభివృద్ధి సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, విమర్శలతో కాదు %-% కార్యక్రమాల ద్వారానే ప్రజల మనసులు గెలవాలని తమ నాయకుడు శ్రీధర్ బాబు చెప్పిన మాటలను తాము విశ్వసిస్తున్నామని తిరుపతి యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రొడ్డ.బాపు, ఎస్సీ సెల్ మండల్ అధ్యక్షుడు కండే.పోచం, టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, నాయకులు వనం రాంచంద్రరావు, బొల్లపల్లి వెంకట స్వామి గౌడ్, గంట వెంకట రమణారెడ్డి, ఎల్లా రాంమ్మూర్తి, తీగల సమ్మయ్య, ముస్యాల శ్రీనివాస్, కోరకొప్పుల తులసీరామ్ గౌడ్, కొలిపాక సారయ్య, కొప్పుల గణపతి, బర్ల శ్రీనివాస్, ఎరుకల బాబురావు, గొర్రె నరేష్, చిందం మహేష్, పబ్బతి రాధారెడ్డి, కల్వైన శ్రీకాంత్, కాసెట్టి తిరుపతి, శ్రీనివాస్ యాదవ్, బంకు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**చొప్పదండి ,ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 16 నుండి వచ్చే నెల 14 వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వనున్నట్లు మండల పశు వైద్యాధికారి శశికాంత్ రెడ్డి తెలిపారు. 17, 18 ,19 తేదీల్లో ఆర్నకొండ, 21న కోనేరుపల్లి, 23న రుక్మాపూర్, 24వ తేదీన రేవెల్లి, 25న మల్లన్నపల్లి, 28న పెద్ద కుర్మపల్లి, 29న దేశాయిపేట,30న మంగళపల్లిలో టీకాల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మే 1వ తేదీన చిట్యాలపల్లి, 2న రాగంపేట, 5న కొలిమి కుంట, 6 ,7 తేదీల్లో చొప్పదండి, 8వ తేదీన భూపాలపట్నం, 9న వె దురుగట్ల, 10, 12 తేదీల్లో గుమలాపూర్, 13న సాంబయ్య పల్లి, 14వ తేదీన కాట్నపెల్లిలో టీకాలు వేసే కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం



**చొప్పదండి, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండ పరిధిలోని నోముల రాజయ్య పల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారం పట్ల గర్భిణీలకు అవగాహన కల్పించారు. జంటలకు వంట పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ నర్సింగరాణి, సూపర్వైజర్ శశి కిరణ్మయి, టీచర్ వసంత,అంగన్వాడి టీచర్లు లక్ష్మి, శైలజ, అమృత, సరోజ, ఆశా కార్యకర్తలు పద్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# 39వ సారి రక్త దానం చేసిన సామాజిక కార్యకర్త నరేష్



**చొప్పదండి,ఏప్రిల్16(ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, రక్తదాన మోటివేటర్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ ఇప్పటివరకు 39 సార్లు రక్తదానం చేశారు. తాజాగా కరీంనగర్ ఆసుపత్రి లో డెలివరీ నిమిత్తము అత్యవసర సమయములో ఒక మహిళకి తన బి నెగిటివ్ రక్తాన్ని 39వ సారి దానం చేసారు. ఈ సందర్భంగా నరేష్ ను భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, ప్రముఖ రక్త దాత గాలిపెల్లి కుమార్ అభినందించారు.గత 10 సం.లుగా అత్యవసర సమయంలో రక్త దానం చేసి విలువైన ప్రాణాలను కాపాడు తున్నందుకు చాలా సంతోషంగా ఉందని నరేష్ అన్నారు.తనలాగే ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు, పెళ్లిరోజు, వివిధ శుభకార్యాల రోజులలో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని కోరారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



**చొప్పదండి, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి):** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలో బుధవారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది స్మారకార్థం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఎల్ఎఫ్ కిషన్ ఆధ్వర్యంలో సిబ్బంది చొప్పదండి పట్టణంలోని పెట్రోల్ బంకులు ,గ్యాస్ గోడౌన్ లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా, ఒకవేళ ఏదైనా అనుకోని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సందీప్, మనోహర్, సాగర్ లు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ కాలేజీ హాస్టల్లో పెండింగ్ లో ఉన్న అద్దె బిల్లుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**బీసీ సంక్షేమ హాస్టల్ లో గత మూడు సంవత్సరాలాగా పేరుకు పోయిన అద్దె బిల్లులను వెంటనే విడుదల చేయాలి**
**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి):** గత రెండున్నర మూడు సంవత్సరాలుగా బీసీ కాలేజీ హాస్టల్ లో అద్దె భవనాలు పేరుకపోయి బిల్లులు రాక అద్దె భవన యజమానుల నుండి బీసీ సంక్షేమ హాస్టళ్లను ఖాళీ చేయాలని బిల్లులు చెల్లించని పక్షంలో వేరే భవనాలను చూసుకోవాలని హాస్టల్లపైభవన యజమానులు ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పేరుకుపోయిన అద్దె బిల్లుల బకాయిలను విడుదల చేయాలని బీసీ సంఘం పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎగ్జామ్స్ నడుస్తున్న తరుణంలో మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి అద్దె కిరాయిలు రాక భవన యజమానులు ఖాళీ చేసే విధంగా సంక్షేమ హాస్టల్ లపై ఒత్తిడి ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న సొంత హాస్టల్ భవనాలను నిర్మించాలని ప్రభుత్వ స్థలంలో కాలేజీ హాస్టల్ భవనాలను కొత్త వాటిని నిర్మించినట్టయితే ప్రభుత్వానికి ఈ బిల్లులు ఎంతగానో తగ్గినట్టు అవుతుంది. నెలకు లక్షలాది రూపాయలు అద్దె భవనాలకు చెల్లించడం వల్ల ఆ డబ్బు సొంత భవనాలకు ఉపయోగించినట్టయితే మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకుంటున్నటువంటి హాస్టళ్లకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడానికి వీలుంటుంది అన్నారు.వెంటనే ప్రభుత్వం అద్దె భవనాలకు బదులుగా బీసీ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని లేనియెడల , ఎమ్మెల్యేలకార్యాలయాలు,కలెక్టర్కార్యాలయాలు ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొనీ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు నార్ల శ్రీకాంత్, అశ్విత్ గౌడ్,సూర్య ,కొలనూర్ భార్గవ్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**-తూకం యంత్రాలు తేమయంత్రాల పనితీరు పరిశీలన**



**జమ్మికుంట, ఏప్రిల్16( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో, తుమ్మనపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. తూకం యంత్రాలు, తేమ యంత్రాలు పనితీరును పరిశీలించారు. కల్లాల వద్ద సన్నాలు, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను, మిల్లింగ్ కు పంపే ధాన్యం వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్దిష్ట తేమ శాతానికి రాగానే ధాన్యం కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కట్టింగు, కోతలు లేకుండా కొనుగోళ్లు జరపాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాల ఆదేశించారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం డబ్బులు వచ్చేలా ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు.కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చే మహిళలకు, ఉపాధి హామీ కూలీలకు 'ఆరోగ్య మహిళ' ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మెడికల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, తహసీల్దార్ కనకయ్య, ఎంపిడిఓ సునీత, ఏడిఏ సునీత, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈఓ సౌమ్య, ధాన్యం కొనుగోలు సెంటర్ల ఇన్చార్జులు రమేష్, వివేక్ ఉన్నారు..

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్-కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీ**



**కోనరావుపేట: ఏప్రిల్.16(ప్రజా జ్యోతి):** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. కోణారావుపేట మండల కేంద్రంలో అర్హులైన 23 మంది లబ్ధిదారులకు 23 లక్షల కల్యాణ లక్ష్మి, చెక్కులను,ముఖ్యమంత్రి సహయ నిది చెక్కులను పంపిణీ చెసి ఇందిరా మహిళా శక్తి కింద ఐకేపీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు.నిమ్మపల్లి గ్రామంలోని శ్రీ బీరప్ప స్వామి మహోత్సవంలో ప్రభుత్వ విప్ పాల్గొని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు.. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.**సన్న బియ్యం పై బీజేపీ రాజకీయం చేస్తుంది.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పై బిజెపి వారు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.. కొందరు ఫ్లెక్సీలు కట్టి మేం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, బిజెప వారు పంపిణీ చేస్తే మీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యాన్ని ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని. బిజెపి ప్రభుత్వం ఇలాంటి పథకాలను తమ రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.

# ఆర్మీ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలి**

**: గోదావరిఖని ఏసీపీ రమేష్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 16 ::**అగ్ని వీర్ రిక్రూట్ మెంట్ టెస్టులో ఉత్తీర్ణతను సాధించేందుకు అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సూచించారు. గోదావరిఖని సిఈర్ క్లబ్ లో అగ్ని వీర్ ఆర్మీ రిక్యూమెంట్ ఫిజికల్, రాత పరీక్షకు సన్నదం అయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ లో భాగంగా బుధవారం స్టడీ మెటీరియల్ ను ఏసీపీ రమేష్, ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి గార్ల చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ....అగ్నివీర్ ద్వారా ఇండియన్ ఆర్మీ వింగ్లోకి రిక్రూట్మెంట్ కోసం జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష, దేహదారుఢ్య శిక్షణను అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్టేడియంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్, మెడికల్, ఇతర ఫిజికల్ టెస్టులు అర్హత సాధించడానికి అన్ని రకాల శిక్షణ ఇస్తామని. దీన్ని సద్వినియోగం చేసుకోని ఉద్యోగ సాధనకై పట్టుదలతో నిరంతర శ్రమతో కష్టపడి అందరు ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలని, తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలని, ఉద్యోగాలు సాదించాలనే తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలని సూచించారు.ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, ఇంచార్జి మహిపాల్రెడ్డి, టీచింగ్ ఫాకల్టీ పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో చెక్కుల పంపిణీ

**నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**



**జమ్మికుంట, ఏప్రిల్16 ( ప్రజాజ్యోతి ):**హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు 17ఏప్రిల్ ఉదయం 9గంటలకు హుజురాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు సకాలంలో వచ్చి తీసుకొని వెళ్లాలని లబ్ధిదారులకు సూచించారు..

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్పు



**కోనరావుపేట: ఏప్రిల్.16(ప్రజా జ్యోతి):** మండలంలో %ాజు్రా-ఱ=ఱూ% పర్యవేక్షణ లో ఉషోదయ మండల సమాఖ్యఆధ్వర్యంలో మహిళా గ్రామ సమాఖ్య ల ద్వారా నిర్వహించ బడుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ రోజు గౌరవ %మీూ% ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ గారుకొనరావుపేట సెంటర్ను ప్రారంభించడం జరిగింది.అలాగే మామిడిపల్లి,నాగారం,కొండాపూర్, బావుసాయి పేట, గోవిందరావు పేట,వట్టిమల్ల, గొల్లపల్లి,బుక్యా రెడ్డి తండా, మరిమడ్ల,అజ్మీర్ తండా,జై సేవాలాల్ ఉరుతండా, నిమ్మపల్లి గ్రామంలో గౌరవ %ూవీజ% చైర్మన్ ఎల్లయ్యగారు,గౌరవ వైస్ చైర్మన్ ప్రభాకర్ గారు, మరియు గౌరవ డైరెక్టర్ లు ప్రారంభించడము జరిగింది.మర్థనపేట,మల్కాపేట గ్రామాలలో గౌరవ తహసీల్దార్ ప్రారంభించడము జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, మహిళ సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ద్విచక్రవాహనం డీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరగడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం జమ్మికుంటలో రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మర్చిపోకముందే బుధవారం మరొక వ్యక్తి ద్విచక్ర వాహనం పై వస్తూ ట్రాక్టర్ ఢీకొని తీవ్ర గాయాలైన ఘటన జమ్మికుంటలో చోటుచేసుకుంది. జమ్మికుంట పట్టణానికి చెందిన పెరుమాండ్ల సుధాకర్ గౌడ్ (42) కుటుంబ సభ్యుల వివాహ శుభకార్యానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన సూరి సురేష్ అనే వ్యక్తి చెందిన ట్రాక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సుధాకర్ గౌడ్ ని ఢీ కొట్టింది. దీంతో సుధాకర్ తీవ్రంగా గాయపడగా ప్రాథమిక చికిత్స కోసం ప్రవేటు ఆసుపత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ కు తరలించారు. సుధాకర్ చిట్యాల మండలంలోని ఓ రైస్ మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్నాడు . ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని పలు ప్రధాన వీధుల వద్ద ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ పోలీసు యంత్రాంగం సరిగా స్పందించకపోవడంతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జితోపాటు గాంధీ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తాల వద్ద పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు అభిప్రాయాన్ని పడుతున్నారు.

# కొండ గొర్ల చంటి మరణం తీరని లోటు

**భార్య మరణంలోనూ రాజేష్ చూపిన సాహసం సమాజానికి మార్గదర్శకం**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్,**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి) , ఏప్రిల్ 16:** కొండ గొర్ల చంటి మరణం తీరనిలోటని, ఆమె మరణంలోనూ కొండ గొర్ల రాజేష్ కుటుంబం చూపిన ఈ అవయవ దాన సాహసం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఇటీవల సమతా ఫౌండేషన్ సభ్యుడి, నేతకానీ సంఘం నాయకుడి, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు కొండ గొర్ల రాజేష్ సతీమణి చంటి(38) అనారోగ్యంతో మృతి చెందారు. వారి జ్ఞాపకంగా రొయ్యూరు గ్రామంలో నిర్వహించిన యాది సభకు సమతా సైనిక దళ్, సమత ఫౌండేషన్ సభ్యులతో, నేతకాని సంఘం నాయకులతో, ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి, సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు లింగమూర్తిలతో కలిసి ఆయన హాజరై కొండ గొర్ల చంటి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంటి జ్ఞాపకంగా వారి కుటుంబానికి సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోట మహేష్ రచించి పాడిన 2 పాటలను ప్రధానం చేశారు. యాది సభలో కోట మహేష్ కళా బృందం పాడిన పాటలు అందరి కళ్ళల్లో నీళు తెప్పించాయి. అనంతరం వారు మాట్లాడుతూ..."అవయవ దానం అనేది అత్యున్నత మానవతా సేవ అని, ఒక వ్యక్తి మరణానంతరం తన శరీరం మట్టిలో కలిసిపోకుండా ఇతరుల జీవితాలలో వెలుగుని నింపడం కోసం ప్రతీ ఒక్కరూ అవయవ దానం చేయాలన్నారు. అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందరూ ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని కోరారు... కొండ గొర్ల రాజేష్ కుటుంబ మరొకరి జీవితాలలో వెలుగు నింపాలని ఆకాంక్షిస్తూ వారి మరణాంతరం అవయవాలతోపాటు పూర్తి బాడీని మెడికల్ కాలేజీ విద్యార్థుల కోసం సదాశయ ఫౌండేషన్ వారికి దానం చేశారు. వారితో పాటు గ్రామంలోని చాలా మంది ప్రజలు నేత్రదానం, అవయవదానం చేశారు. వారి మానవతా దృక్పథానికి సదాశయ ఫౌండేషన్ వారు అభినందిస్తూ అవయవ దాన కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కొండ గొర్ల రాజేష్ మాట్లాడుతూ తన భార్య చంటి జ్ఞాపకాలను తన గుండెల్లో దాచుకొని ఆమె ఆశయాల సాధనకు కృషి చేస్తానన్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు సమాజ సేవ కోసం, సమాజంలో మార్పు కోసం, మూఢనమ్మకాల నిర్మూలన కోసం పనిచేస్తానని తెలిపారు, తనకు ధైర్యం నింపుతూ వెన్నంటి ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న దుర్గం నగేష్ కి, బైరి నరేష్ కి, ప్రజా సంఘాల నాయకులకు, నేతకానీ సంఘం నాయకులకు, బంధు మిత్రులకు కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం విశ్వనాథ్, చందనగిరి శివప్రసాద్, నేతకాని సంఘం నాయకులు జాడి చొక్కా రావు కుమ్మరి చిన వెంకటయ్య, దుర్గం లక్ష్మీకాంత్, కుమ్మరి రాంబాబు, దుర్గం రాజేష్, బెడిక రమేష్, దుర్గారావు, ప్రజా సంఘాల నాయకులు సాంబశివరావు, యోగ గురువు రాంబాబు, కొండగుర్ల రాజేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి లో చౌరస్తా జంక్షన్ ఏర్పాటుకు కృషి.

**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



**జమ్మికుంట, ఏప్రిల్16( ప్రజాజ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జంక్షన్ లలో ముఖ్యమైన జంక్షన్ కొత్తపల్లి జంక్షన్ అని, దీని ఏర్పాటు చేయబోతున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. బుధవారం కొత్తపల్లి జంక్షన్ ఏర్పాటు స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఇల్లందకుంట, ధర్మారం, కొత్తపల్లి వెళ్ళు దారిలో ఉన్న ప్రధాన కూడలి కొత్తపల్లి కూడలి (జంక్షన్) అని, ప్రజలకు ఎవరికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జంక్షన్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఇప్పటి వరకు 15లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన నిధులకై సిడిఎంఏకు లేఖ పంపినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఇల్లందకుంట సీతారామ చంద్ర స్వామి ఆలయానికి వెళ్ళే వారు, ధర్మారం వైపు వెళ్ళేవారు, కొత్తపల్లి వారికి ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా చూస్తామన్నారు. ఈ జంక్షన్ ను చూడగానే జమ్మికంట అభివృద్ధి తెలియాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, టి. పి. ఓ. శ్రీధర్, అర్ ఐ భాస్కర్ లతో పలువురు పాల్గొన్నారు.

# కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీరప్ప ఉత్సవాలు



**కొనరావుపేట:ఏప్రిల్.16(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని నిమ్మపల్లి (గొల్లపల్లి)గ్రామంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న బీరప్ప ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈరోజు జరిగిన కార్యక్రమాలలో బీరప్ప కామరవతి నాగవెల్లి కార్యక్రమాలు జరిగినవి ఇట్టి ఉత్సవాలకు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ ప్రభాకర్ డైరెక్టర్లు నాగరాజు వాల్య నాయక్ అజీమ్ ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ నాయకులు మానుక సత్యం నాగండ్ల భూమేష్ లవన్ రవి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శులని సస్పెండ్ చెయ్యాలని వినతి

**- అంబేడ్కర్ జయంతి నిర్వహించని కార్యదర్శులు**

**- పలువురికి పర్మిషన్ ఎలా..**





**మల్లాపూర్ ఏప్రిల్ 16,ప్రజాజ్యోతి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చినప్పటికీ మల్లాపూర్ మండలంలో పలువురు కార్యదర్శులు అధికారుల మాటలను పెడచెవిన పెట్టి కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. ఇది కాస్త మండలంలో చర్చనీయంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్, జిల్లా కలెక్టర్ భారత రత్న భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాని మండలంలోని 10 గ్రామాల కార్యదర్శులు అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొనకపోవడంతో అంబేద్కర్ సంఘ సభ్యులు వారిపైన చర్యలు తీసుకోవాలని మండల ఎంపీడీవో శశి కుమార్ రెడ్డికి బుధవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ మేరకు పలువురు నాయకులు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారికంగా చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ మండల ఎంపీడీవో, ఎంపీవో సెలవు తీసుకోవడంతో పలువురు కార్యదర్శులు సైతం కార్యక్రమాల్లో పాల్గొనలేదు. దింతో అంబేద్కర్ సంఘ నాయకులు ఆయా గ్రామాల కార్యదర్శుల పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేసారు. ఈ క్రమంలో వివిధ కారణాలతో పలువురు కార్యదర్శులు అనుమతులు తీసుకున్నారని ఎంపిడివొ చెప్పుకొచ్చారు. గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లేకపోవడంతో ప్రత్యేక అధికారులే బాధ్యతాయుతంగా అంబేద్కర్ జయంతి నిర్వహించాల్సి వుండగా నిర్లక్ష్యం వహించడం, పలు గ్రామాల కార్యదర్శులు కలెక్టర్ ఇచ్చిన సర్కులర్ ప్రకారంగా దళిత సంఘాలకి సమాచారం అందించి అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించాలని ఉన్నప్పటికీ ఏ ఒకరికి కూడా సమాచారం అందించకుండా నామమాత్రంగా వేడుకలను జరిపించడం పై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై మండల ఎంపీడీవోను వివరణ కోరగా కార్యక్రమాల్లో పాల్గొనని ఆరుగురు కార్యదర్శులకు మెమో లు ఇచ్చినట్లుగా తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం లేకపోవడంతో ఆ చిత్రపటం ఎక్కడ ఉంది అని అంబేద్కర్ సంఘ సభ్యులు వెతకగా సూపరిండెంట్ రూములో బీరువా పక్కన చెత్త బుట్టల దగ్గర ఉండడం తో మండిపడి ఎంపీడీవో రూంలో ఏర్పాటు చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లేనిది రాజ్యాంగం లేదని ఎవరికి ఉద్యోగం లేదని కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటానికి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబెడ్కర్ సంఘాల సీనియర్ నాయకులు న్యాయవాది ఎర్ర రమేష్, మల్లాపూర్ పట్టణ అధ్యక్షుడు పులేరి రాము, సీనియర్ నాయకులు సిద్ధ బాలరాజు, దళిత రాజు, దామెర రాజశేఖర్ ఉయ్యాల లక్ష్మణ్, మేకల సతీష్, నూతిపెల్లి బీమ్ రాజ్, తల్వార్ ప్రేమ్, సుద్ధపల్లి మనోహర్, గడచంద శైలేష్, తలారి వినీల్, తలారి రాము తదితరులు పాల్గొన్నారు.